
‘కొండ’ంత ప్రగతి

కొండవాలు ప్రాంతాల్లో సమస్యలకు మోక్షం లభించింది. గత ప్రభుత్వాలు మాటలేగానీ చేతల్లో ఏమీ చేయలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కో సమస్య పూర్తిగా పరిష్కరిస్తోంది. పక్కా ప్రణాళికతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తోంది. జీవీఎంసీ 46వ వార్డు కంచరపాలెం, తాటిచెట్లపాలెం, కైలాసపురం కొండవాలులో పలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు సమకూరాయి. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో జరగని కొండవాలు అభివృద్ధి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శరవేగంగా జరుగుతుండడంతో కొండవాలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


శాంతినగర్‌లో నిర్మించిన గెడ్డలకు రక్షణగోడలు

- రూ 5.28 కోట్లతో కొండవాలు ప్రాంతాల అభివృద్ధి
- జీవీఎంసీ 46వ వార్డులో శరవేగంగా పనులు
- సీసీ, బీటీ, డ్రైనేజీలు, రక్షణగోడలు, మెట్లమార్గాలు
- 80 శాతం పనులు పూర్తికావడంతో ప్రజలు హర్షం

కంచరపాలెం: వార్డు పరిధి అంతా కొండవాలు ప్రాంతంగా ఉండడంతో మౌలిక వసతులు కల్పించడానికి కష్టతరంగా ఉండడం, కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండేది. గతంలో సంజీవయ్యకాలనీలో కొండచరియలు విరిగి పడిన సంఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లలో శాంతినగర్, మధుసూధనగర్, కైలాసపురం, సంతోషనగర్, సూరిబాబునగర్, లక్ష్మీనారాయణపురం, కస్తూరినగర్-1,2 ప్రాంతాల్లో సుమారు రూ 5.28 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ఈ ప్రాంతాల అభివృద్ధికి వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఎంతగానో శ్రమించారు. జీవీఎంసీ కమిషనర్, నగర్ మేయర్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లారు. ఆ సమస్యలు పరిష్కారం ఆయన నిత్యం ఫాలోఅప్ చేస్తూ ఉన్నారు. ఈ కారణంగా రూ 5.28 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ఇంకా కొన్ని జరుగుతున్నాయి.


కస్తూరినగర్‌లో సుందరంగా మెట్లమార్గం





సంతోష్‌నగర్‌లో బీటీ రోడ్డు నిర్మాణం

చురుగ్గా నిర్మాణ పనులు

నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, వార్డు కార్పొరేటర్ సతీష్ కృషితో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, మెట్లమార్గాలు, కొండవాలుకు రక్షణగోడలు, కాలువలు, గెడ్డలు–రక్షణ గోడలు, మెట్ల మార్గాలకు రెయిలింగ్, కమ్యూనిటీ హాళ్లు తదితర మౌలిక వసతులు సమకూరుతున్నాయి. ఇప్పటికే సుమారు రూ 3.50 కోట్లతో నిర్మించిన పనులు పూర్తికాగా.. మరో రూ.2కోట్లతో పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. వార్డులో సమస్యల పరిష్కరం కావడం, అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతుండడంతో కొండవాలు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


కొండవాలు అభివృద్ధికి భూమిపూజ చేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ (ఫైల్)

నమ్మి ఓటేశాం..నమ్మకంగా అభివృద్ధి చేస్తున్నారు



కొండవాలులో ఎన్నో ఏళ్లగా నివాసం ఉంటున్నాం. మౌలిక వసతులు ఏనాడు కనిపించలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత మా గోడు పట్టించుకున్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. నమ్మి ఓటేసినందుకు అభివృద్ధి చేస్తున్నారు. స్థానిక కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కటుమూరి సతీష్‌కి ఓటేసి గెలిపించుకున్నాం. ఆయన కృషితో నిధులు విడుదల కావడంతో అభివృద్ధి చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే 80 శాతం అభివృద్ధి పనులు జరిగాయి.

– వరలక్ష్మి, కస్తూరినగర్

ప్రజల సహకారంతో అభివృద్ధి



కొండవాలు ప్రాంతాలను అభివృద్ధి చేయడం ఎంతో కష్టతరంతో కూడిన పని. కొండవాలు ప్రాంతాల రూపురేఖలు మార్చాలని ప్రయత్నించా..ఆ ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం పూర్తిగా లభించింది. వార్డు అభివృద్ధికి జీవీఎంసీ, ఎంపీ నిధులు విడుదల చేశారు. దీంతో స్మార్ట్ వార్డుగా తీర్చిదిద్దే అవకాశం లభించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే సమస్యలు లేని వార్డులుగా తీర్చిదిద్దుకోవచ్చు.

– కటుమూరి సతీష్, జీవీఎంసీ డిప్యూటీ మేయర్

46వ వార్డు అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల వివరాలు

వార్డులో ప్రాంతాలు	పనులు	నిధులు
1. లక్ష్మీనారాయణనగర్, మధుసూధనగర్, సూరిబాబునగర్, కసూర్తినగర్-1,2, సంజీవయ్యకాలనీ..	సీసీ రోడ్లు	రూ.43లక్షలు
2. మధుసూధనగర్, కస్తూరినగర్, శాంతినగర్, సంజీవయ్యకాలనీ	మెట్లమార్గాలు (సీసీ)	రూ.40లక్షలు
3. మధుసూధనగర్, శాంతినగర్ సూరిబాబునగర్, కస్తూరినగర్-1,2 సంజీవయ్యకాలనీ..	డ్రైనేజీలు (సీసీ)	రూ.40లక్షలు
4. కస్తూరినగర్	అంగన్వాడీ భవనం	రూ.7లక్షలు
5. శాంతినగర్	కళావేదిక	రూ.35లక్షలు
6. శాంతినగర్	కమ్యూనిటీ హాల్	రూ.15లక్షలు
7. శాంతినగర్	రక్షణగోడ	రూ.20లక్షలు
8. మధుసూధనగర్, కస్తూరినగర్ లక్ష్మీనారాయణపురం, సంజీవయ్య కాలనీ.	సీసీ రోడ్లు	రూ.1.66కోట్లు
9. కస్తూరినగర్, శాంతినగర్, మధుసూధనగర్, సంజీవయ్యకాలనీ లక్ష్మీనారాయణపురం	మెట్లమార్గాలు	రూ.55లక్షలు
10. మధుసూధనగర్, శాంతినగర్ కస్తూరినగర్-1,2 సంజీవయ్యకాలనీ	సీసీ డ్రైనేజీలు	రూ.30లక్షలు
11. మధుసూధనగర్, సంతోషనగర్ శాంతినగర్, కస్తూరినగర్	రేయింగ్ పనులు	రూ.15లక్షలు
12. సంజీవయ్యకాలనీ	కమ్యూనిటీహాల్	రూ.35లక్షలు
13. లక్ష్మీనారాయణపురం	గెడ్డకు రక్షణగోడ	రూ.20లక్షలు
14. సంతోషనగర్	బీటీ రోడ్డు	రూ.40లక్షలు
15. కస్తూరినగర్	కమ్యూనిటీహాల్	రూ.15లక్షలు

మెరుగైన పరిపాలనే ప్రభుత్వ ధ్యేయం


సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న కేకేరాజు తదితరులు

మద్రిపాలెం: ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు అన్నారు. 53,54వ వార్డుల పరిధిలోని 300 శివనగర్ సచివాలయం సాయినగర్ ప్రాంతంలో మంగళవారం 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజనితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి పరిష్కరించగలి గామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, ఎయిర్‌పోర్టు అడ్వయిజరీ కమిటీ మెంబర్ అంబటి శైలేష్, వైఎస్సార్ సీపీ నగర సహాయ కార్యదర్శి నాజిమ్ అబ్బాస్, 53, 54వ వార్డు నాయకులు, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన కేకే రాజు


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకేరాజు

సీతమ్మధార : జీవీఎంసీ పరిధి 14 వార్డులోని బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మంగళవారం నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ సమన్వయకర్త కేకే రాజు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు కేకేరాజుకు వినతులు అందజేశారు. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించగా..మరొకొన్నింటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, డైరెక్టర్ పైడి రమణ, మాజీ కార్పొరేటర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పిల్లల చదువుకు భరోసా


వివిధ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్

సీతంపేట: పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ అన్నారు. స్థానిక మధురానగర్ జీవీఎంసీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లులకు జగనన్న ప్రవేశపెట్టిన విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు- నేడుతో కార్పొరేట్‌కు దీటుగా పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలను చదువుకు ఇబ్బంది లేకుండా తల్లి బ్యాంకు ఖాతాలో అమ్మ ఒడి నగదు జమ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శాంతికుమారి, దేముడు బాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌ఎంసీహెచ్ స్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశం

సీతమ్మధార : సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని ఎన్‌ఎంసీహెచ్ హైస్కూల్‌లో పేరెంట్స్ కమిటీ, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జేవీకే, అమ్మ ఒడి, సీబీఎస్‌ఈ సిలబస్, ఆంగ్ల మాధ్యమం, నాడు-నేడు, జగనన్న గోరుముద్ద పథకం, జగనన్న ఆణిముత్యాలు వంటి పథకాలపై చర్చించినట్లు పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.రాఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరెంట్స్ కమిటీ సభ్యులు ఎం.ఇందిర, రాజ్యలక్ష్మి, హెచ్‌ఎం రాంప్రసాద్, హస్టల్ మేట్రిన్ నాగలక్ష్మి, విద్యా సెక్రటరీ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవం


ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న తల్లిదండ్రులు

మురళీనగర్: రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ విప్లవాన్ని సృష్టించి చరిత్రలో నిలిచారని మాధవదార జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.బ్రహ్మాజీ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో పేరెంట్ టీచర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తామన్నారు. అతి పెద్ద కార్పొరేట్ పాఠశాలలకు కూడా ఇటువంటి సదుపాయాలు లేవని చెప్పారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రభుత్వ పాఠశాలల దశను మార్చాయన్నారు. మనబడి నాడు-నాడు, అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరు ముద్ద, జగనన్న ఆణిముత్యాలు, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సబ్జెక్టు టీచర్ల నియామకం, విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్య సాధనలో భాగంగా టోఫెల్ ప్రైమరీ, జూనియర్ శిక్షణ ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని తల్లితండ్రులు వినిపించారు.

సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్


వ్యాపారులకు సూచనలు ఇస్తున్న ట్రాఫిక్ సీఐ అప్పారావు

మద్రిపాలెం: కంచరపాలెం పరిధిలోని ట్రాఫిక్ పై ఆంక్షలు విధిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంగళవారం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో కరాస, మద్రిపాలెం, 104 ఏరియాలో బీఆర్‌టీఎస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో ఆక్రమణలపై దృష్టి సారిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు సీఐ మళ్ల అప్పారావు తెలిపారు.ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగించామన్నారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ మొబైల్ ఏఎస్‌ఐ అప్పారావు,హెడ్ కానిస్టేబుల్ సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ అచ్యుతరావు



మహారాణిపేట : ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా కేజీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.అచ్యుతరావు తిరిగి నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన డాక్టర్ అచ్యుతరావు వైద్య సేవల్లో మూడు జిల్లాల్లో పేరు పొందారు. గతంలో ఒకసారి ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా పని చేశారు. నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు, వైద్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

1న ‘నాన్న నీ మనసే వెన్న’ కార్యక్రమం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: వాత్సల్య బాంధవ్యంగా నాన్న నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి అన్నారు. తన్మయి క్రియేషన్స్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న నిర్వహించనున్న ‘నాన్న నీ మనసే వెన్న’ కార్యక్రమం పోస్టర్‌ను వీసీ ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఫాదర్స్ డేను పురస్కరించుకుని 143 మంది అతిథులు నాన్న గురించి మాట్లాడేలా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా నమోదు చేస్తారని వీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు బి.ఎస్.చంద్రశేఖర్, కార్యదర్శి సి.హెచ్.వి.సత్యనారాయణ, కార్యక్రమ సమన్వయకర్తలు బాదంగీర్ సాయి, ఎస్.నాగేశ్వరరావు, సభ్యులు ఎం.వి.రాజశేఖర్, కె.రాజు, ఎం.హరిమోహన్, జి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న రంగసాయి నాటక గ్రంథాలయంలో 1వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెలలో అమృతమయి అమ్మ పేరుతో నిర్వహించిన కార్యక్రమం ఇప్పటికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది.

ఆలయానికి ఆదాయం

- పోలమాంబ ఆలయ కల్యాణ మండపానికి వేలం పాట
- రూ.46.65 లక్షలకు ఖరారు
- గతేడాది కంటే రూ.8.85 లక్షలు అధికం


పోలమాంబ ఆలయ కల్యాణ మండపం

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డులోని పోలమాంబ ఆలయానికి ఆదాయ వనరుగా కల్యాణ మండపం నిలుస్తోంది. ఈ ఏడాది వేలం పాటలో భారీ ఆదాయం సమకూరింది. రెండు సంవత్సరాల కాలానికి ఈ నెల 21న వేలం నిర్వహించగా.. అక్కయ్యపాలేనికి చెందిన సింహాద్రి రూ.46.65 లక్షలకు దక్కించుకున్నారు. జూలై 1 నుంచి కొత్త కాంట్రాక్టర్ కల్యాణ మండపం నిర్వహణ బాధ్యతలు తీసుకోనున్నారు. గతంలో కంటే దాదాపు రూ.8.85 లక్షల ఆదాయం కల్యాణ మండపం వేలంపాట ద్వారా అధికంగా వచ్చింది.

నగరంలో 14 గ్రామాలకు ఇలవేల్పుగా కొలిచే పోలమాంబ ఆలయం నగరం మధ్యలో ఉంది. ఆలయాన్ని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో కల్యాణ మండపం నిర్మించి అభివృద్ధి చేసారు. దీంతో పాటు ఆలయం ఆనుకుని రోడ్డుపై ఆరు వాణిజ్య దుకాణాలను సైతం నిర్మించారు. వీటితో ఆలయానికి ప్రతీ సంవత్సరం భారీగా ఆదాయం సమకూరుతోంది. ఆరు షాపుల్లో ఒకటి కోర్టు వివాదంలో ఉండగా.. మిగతా 5 దుకాణాలు నిర్వహణలో ఉన్నాయి. వీటి నుంచి ప్రతి నెలా రూ.75,500 ఆదాయం లభిస్తోంది. ప్రస్తుతం దుకాణాలు, కల్యాణ మండపం నుంచి ఆలయానికి అర కోటికి పైగా ఆదాయం వస్తోంది. వివాదంలో ఉన్న దుకాణాన్ని సైతం స్వాధీనం చేసుకుని అద్దెకు ఇవ్వడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.


భోజనాలకు అనువుగా ఉన్న విశాల స్థలం

మండపం వేలానికి విశేష స్పందన

ఆలయాన్ని ఆనుకుని సమీప గ్రామాల ప్రజలకు ఉపయుక్తంగా రెండు అంతస్తుల్లో కల్యాణ మండపం నిర్మించారు. ఒక్కో అంతస్తులో విశాలమైన హాలు, రెండేసి గదులు ఉన్నాయి. దీనికి ఆనుకుని విశాలమైన ఖాళీ స్థలం, భోజనాలు ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా ఆరుబయట పెద్ద షెడ్, వంటకు ప్రత్యేక షెడ్, స్టోర్ రూం వంటివి నిర్మించారు. రెండు సంవత్సరాల క్రితం దీనికి వేలం వేయగా రూ.37.80 లక్షలకు పాడుకున్నారు. తాజాగా ఇటీవల నిర్వహించిన వేలం పాటలో రూ.45.65 లక్షలకు ఈ-వేలంలో నగరానికి చెందిన సింహాద్రి దక్కించుకున్నారు. దీంతో ఈ సంవత్సరం వేలం పాటలో అదనంగా రూ.8.85 లక్షలు ఆదాయం ఆలయానికి సమకూరింది. మొదటి ఏడాది కంటే 10 శాతం అదనంగా రెండో సంవత్సరం అద్దె రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో వచ్చే సంవత్సరం రూ.50.21 లక్షలు అద్దె రూపంలో ఆలయానికి లభించనుంది.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష పాల్గొన్నారు.

29న సహస్ర తులసిపూజ

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 29న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో శిరీష తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని ఈవో పేర్కొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా కనకదుర్గమ్మ పండగ


కార్పొరేటర్ గోవింద్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ

సీతంపేట: జీవీఎంసీ 25వవార్డు బీటీఆర్ కాలనీలో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి వార్షికోత్సవం , అమ్మవారి ప్రధాన పండగ మంగళవారం వైభవంగా జరిగింది. సమీప ప్రాంతాల భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోవింద్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. సాయంత్రం మేళతాళాలతో అమ్మవారి ఘటాలు ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రంజింపజేసిన సంగీత విభావరి


పాటలు పాడుతున్న గాయనీగాయకులు


సీతంపేట: పాటే మా ప్రాణం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విశాఖపౌర గ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం సినీ సంగీత విభావరి అలరించింది. గాయకులు ఎస్పీ బాలు, సంగీత దర్శకులు జేవీ రాఘవులు చిత్ర గీతాలు ఆలపించి అలరించారు. గాయకులు నాగులాపల్లి వెంకటేశ్వరరావు, మనుపల్లా వెంకటేష్, పద్మ ప్రియదర్శిని, బొమ్మిడి సత్యనారాయణ, మాధురి, జగదీష్ కుమార్, గౌరి, జయరావ్, జాస్మిన్, వీవీఎస్ మూర్తి, పూర్ణ తదితరులు సినీ గీతాలు మృదుమధురంగా ఆలపించి ప్రేక్షకులను రంజింపజేశారు.

ఆక్రమణల తొలగింపు


రోడ్డు పక్కన ఉన్న బడ్డీలు తొలగిస్తున్న జీవీఎంసీ అధికారులు

సీతమ్మధార : గిరి ప్రదక్షణకు నడిచే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంగళవారం జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు అప్పుఘర్ నుంచి సీతమ్మధార వరకు రోడ్డు పక్కన ఉన్న బడ్డీలతో పాటు ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలిగించారు. డీసీపీ నరేంద్ర ఆధ్వర్యంలో ఏసీపీ శాస్త్రి భవన్ నేతృత్వంలో టీపీవో తేజ సమక్షంలో వీటిని తొలగించారు.ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు, చైన్‌మన్లు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యమాంబ మారువారం పండగ


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

సీతంపేట: అక్కయ్యపాలెం గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి మారువారం పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. గౌరీసేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, మొక్కుబడులు సమర్పించారు. 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ దంపతులు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయంవద్ద మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కొయిలాడ వేణుగోపాల్, గౌరవాధ్యక్షుడు పాలమరశెట్టి ఎస్.జె.వి. ప్రసాద్, చైర్మన్ రాజగిరి అప్పలరాజు, వైస్ చైర్మన్ మళ్ల త్రినాథరావు, ప్రధాన కార్యదర్శి ఆడారి పారుపల్లి రవి, డిప్యూటీ ప్రెసిడెంట్ పిల్లా ఫకీర్ నాయుడు, కోశాధికారి పెంటకోట సత్యప్రసాద్, ఆడిటర్ పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి మోహన్, పిల్లా గోపి, రాపేటి మాలినాయుడు తదితరులు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు.